మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 145 | ఆదివారం 16 - 11 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## కూటమి ప్రభుత్వంపై యాంకర్ శ్యామల తీవ్ర విమర్శలు



2లో..




# సేషాచలం అడవుల పవిత్రతను రక్షించాలి

- రెడ్ సాండర్స్ అక్రమ రవాణాపై పవన్ కళ్యాణ్ ఘాటు హెచ్చరిక
- రెడ్ చందనం నరికివేతను "ఆధ్యాత్మిక దూషణ"గా పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి
- మంగళం డిపో గోదాంల పరిశీలనలో బయటపడిన భారీ దోపిడీపై ఆగ్రహం
- అక్రమ రవాణా పై ప్రత్యేక ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ప్రభుత్వం




మన గళం, తిరుమల : సేషాచలం అడవుల్లో జరుగుతున్న రెడ్ సాండర్స్ అక్రమ రవాణాపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం అటవీ నేరం మాత్రమే కాదని, దేశ ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, భారతీయ ఆధ్యాత్మికతపై దాడికి సమానం అని ఆయన వ్యాఖ్యానించారు. సప్తగిరులు పవిత్రతను రక్షించాల్సిన చోటే చెట్లను నరికి రక్త చందనం చెట్లను దోచుకోవడం "దైవ ధర్మాన్ని కించపరచే చర్య"గా పేర్కొన్నారు. "ఈ చెట్లు మన దేశానికి వరం ఈ చెట్లను నరికేవాళ్లు ఒక జీవించే సముదాయాన్ని హతమారుస్తున్నారు" అని పవన్ స్పష్టం చేశారు. రెడ్ సాండర్స్ చెట్ల ఆధ్యాత్మికత, శాస్త్రీయ విశిష్టత, పర్యావరణ విలువలను వివరిస్తూ పవన్ కళ్యాణ్ తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త జగదీష్ చంద్ర బోస్ ప్రస్తావన చేస్తూ, మొక్కలకు జీవం ఉందని, బాధను అనుభవిస్తాయని ఆయన గుర్తుచేశారు. జర్మనీ అటవీ పరిశోధకుడు పీటర్ వోలీబెన్ పేర్కొన్న 'వుడ్ వైడ్ వెబ్' కాన్సెప్ట్‌ను ఉటంకిస్తూ, "ఒక తల్లి చెట్టును నరికితే మొత్తం చెట్ల నెట్వర్క్ విద్యుత్ షాక్‌లా కంపిస్తుంది" అని పవన్ వివరించారు. చెట్లను కేవలం దళసరి కట్టెలుగా చూసే దోపిడిదారులు ఆ అడవుల్లోని జీవ సముదాయాన్ని చీల్చి పారేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా మంగళం డిపోలోని గోదాంల పరిశీలనలో బయటపడిన దృశ్యాలు సేషాచలం అడవులపై గత కొన్నేళ్లుగా జరుగుతున్న భారీ చోరీల పరిమాణాన్ని స్పష్టంగా చూపించాయని పవన్ కళ్యాణ్ అన్నారు. సుమారు 2.6 లక్షల దిమ్మెలు అంటే సుమారు 1.3 లక్షల తల్లి చెట్ల అవశేషాలు గోదాంలలో పేరుకుపోవడం, ఇది 2,000 కోట్లు నుంచి 5,000 కోట్లు వరకు రాష్ట్ర ఖజానాపై జరిగిన ఆర్థిక దోపిడీ అని ఆయన తెలిపారు. "ఈ డబ్బు ప్రజలదే స్కూళ్లు,



రోడ్లు, ఆసుపత్రులు నిర్మించాల్సిన డబ్బు మాఫియాల జేబుల్లోకి వెళ్లింది" అని పవన్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ నరికి దోపిడీ చేసే వ్యక్తులకు అంత ధైర్యం ఎక్కడి నుండి వచ్చిందనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. రెడ్ సాండర్స్ అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించ బోతున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కాగర్' తరహాలోనే అక్రమ రవాణాదారులు, కింగ్‌పిన్లు, స్మగ్లింగ్ మాఫియాలపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "కేవలం అరెస్టులు కాదు వారి ఆస్తులన్నీ ఫారెస్ట్ యాక్ట్ కింద స్వాధీనం చేస్తాము. ఇకపై ఒక్క చెట్టును తాకాలన్న ధైర్యం ఎవరికి ఉండదు" అని పవన్ హెచ్చరించారు. సేషాచలం పవిత్రత, రెడ్ సాండర్స్ జీవం, దేశ ఆస్తిని కాపాడటానికి ప్రభుత్వం కఠిన చర్యలతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వంపై యాంకర్ శ్యామల తీవ్ర విమర్శలు




- విద్య-వైద్య రంగాల్లో జగన్ హయాంలో జరిగిన మార్పులు గుర్తుచేసిన శ్యామల
- ప్రస్తుత ప్రభుత్వం పేద మధ్యతరగతి నుంచి సేవలను దూరం చేస్తోందని ఆరోపణ
- విశాఖ బీచ్ వ్యాఖ్యలు అనుచితమని, అభివృద్ధి దిశ తప్పుతోందని విమర్శ

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు నిలిచిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం పేదలకు అందుబాటులో ఉంచే విధంగా చేపట్టిన కీలక సంస్కరణలు ప్రజలకు ఆశాజనక వాతావరణం కల్పించాయని శ్యామల గుర్తుచేశారు. జగన్ హయాంలో విద్యను పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తిగా భావించి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని శ్యామల వివరించారు. నాడు ఆధునిక పాఠశాలలు, నాణ్యమైన బోధన, డిజిటల్ సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు అభివృద్ధికి పునాదులయ్యాయని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా, సులువుగా అందించేందుకు అమలులోకి తీసుకువచ్చిన వైఎస్సార్ ఆరోగ్యపథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని ఆమె తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ దిశలో వెనకడుగు వేసిందని శ్యామల ఆరోపించారు. విద్య, వైద్య రంగాలను ప్రజలకు దూరం చేస్తూ, పేదలు ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొల్పారని విమర్శించారు. కల్తీ మద్యాన్ని విస్తరించడం, ప్రజా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే చర్యలను ప్రభుత్వం అనుసరిస్తోందని శ్యామల మండిపడ్డారు. "విశాఖ బీచ్‌లో భార్యాభర్తలు పెగ్గులు వేసుకునే సౌకర్యం కల్పించాలని అసెంబ్లీ స్పీకర్ చేయని వ్యాఖ్యలు, నగర అభివృద్ధి దిశ ఏవిధంగా మారిపోయిందో చూపుతున్నాయి" అని ఆమె వ్యాఖ్యానించారు. విశాఖ నగరాన్ని సాఫ్ట్‌వేర్, పరిశ్రమలు, పర్యాటక రంగాల్లో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్న దిశ మరుగునపడిపోయిందని శ్యామల అసంతృప్తి వ్యక్తం చేశారు. "రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? రాష్ట్రాన్ని అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? ప్రజలే గమనించాలి" అంటూ ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ మరింత చర్చనీయాంశంగా మారింది. శ్యామల వ్యాఖ్యలతో విశాఖలో అభివృద్ధి-అధోగతి రాజకీయ వాదోపవాదాలు మళ్లీ వేడెక్కాయి.

# సీఐఐ సమ్మిట్‌లో నారా లోకేష్

- ఈజ్ ఇండియా రెడీ ఫర్ అథెంటిక్ ఏఐ నివేదికను ఆవిష్కరించిన మంత్రి
- సీఐఐ-భారత్ బయోటెక్ మధ్య కీలక ఒప్పందం కుదిరిన వేళ
- ఏఐ అవకాశాలను దేశ అభివృద్ధిగా మలచాల్సిన అవసరాన్ని లోకేష్ పునరుద్ఘాటన




మన గళం, అమరావతి : సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ప్రాంగణంలో నిర్వహించిన ఏఐ అంశంపై జరిగిన ప్రత్యేక సదస్సులో ఆంధ్రప్రదేశ్ విద్య-ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఐ వల్ల ఉద్యోగాల్లో వస్తున్న మార్పులను సవాల్‌గా కాకుండా అవకాశంగా మలుచుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా 'ఈజ్ ఇండియా రెడీ ఫర్ అథెంటిక్ ఏఐ' అనే కీలక నివేదికను లోకేష్ విడుదల చేశారు. భారతదేశం ఏఐ ఆధారిత ప్రపంచ పోటీకి సిద్ధంగా ఉండాలంటే నైపుణ్యాభివృద్ధి, విద్యా విధానాల్లో ఆధునిక మార్పులుఅవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. తదుపరి, నారా లోకేష్ సమక్షంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎండీ, సీఐఐ వైస్ ప్రెసిడెంట్ సుచిత్రా కే. ఎల్లాతో సీఐఐ కొత్త అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం బయోటెక్ రంగంలో పరిశోధన, ఇన్నోవేషన్, శిక్షణలో కొత్త అవకాశాలకు దారితీయనుందని అధికారులు పేర్కొన్నారు. ఏఐ యుగంలో నైపుణ్యాలను పెంపొందించడం, పరిశ్రమ-అకాడెమియా అనుసంధానాన్ని బలోపేతం చేయడం, సాంకేతికతను సమాజహితంలో వినియోగించడం రాష్ట్ర లక్ష్యమని లోకేష్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

## కాకి తెచ్చిన దీపం నాలుగు ఇళ్లను కాల్చేసింది



మన గళం డెస్క్ : విజయనగరం జిల్లా గరివిడి మండలం కోనూరులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కర్తీక మాసం సందర్భంగా ఇంటి పైకప్పుపై వెలిగించిన దీపాల్లో ఒకదాన్ని ఓ కాకి ఎత్తుకెళ్లి పొరుగు ఇంటిపై పడేయడం ఈ ప్రమాదానికి కారణమైందని గ్రామస్తులు చెబుతున్నారు. ఆ ఇల్లు తాటాకులతో నిర్మించబడినది కావడంతో, దీపంలో ఉన్న నిప్పు వెంటనే అగ్ని రూపంలో మారి మంటలు ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. క్షణాల్లోనే ఆ అగ్ని చుట్టుపక్కల ఇళ్లకు వ్యాపించింది. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు నీళ్లు తెచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా, మంటల తీవ్రత పెరగడంతో వేగంగా అబ్బురపరిచిన విధంగా నాలుగు ఇళ్లు మంటల్లో చిక్కుకున్నాయి. తాటాకు ఇళ్లలో ఉండే పదార్థాలు త్వరగా మంటలు పట్టుకోవడం వల్ల మొత్తం ఇళ్లు కాలిపోయే వరకు ఎవరికీ అడ్డుకట్ట వేయడం సాధ్యం కాలేదు.

## సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వైఎస్ జగన్





మన గళం, అమరావతి : తెలుగు సినిమా రంగానికి నవీన దారులు చూపిన ప్రయోగశీలి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. కోట్లాది మందిని ఆకట్టుకున్న గొప్ప నటుడిగానే కాకుండా, వ్యక్తిగతంగా అనేక మందికి సహాయసహకారాలు అందించిన మానవతావాదిగా కృష్ణ గారి పాత్రను జగన్ స్మరించారు. తెలుగు సినీ పరిశ్రమలో ఎప్పుడూ కొత్తదనాన్ని అన్వేషిస్తూ, ప్రయోగాత్మక సినిమాలతో ప్రేక్షకులకు భిన్నమైన అనుభవం అందించిన నటుడు కృష్ణ అని జగన్ పేర్కొన్నారు. ఆయన తెచ్చిన వినూత్నత, సాహసిక నిర్ణయాలు తెలుగు సినిమాకు కొత్త దిశా నిర్దేశం చేశాయని గుర్తుచేశారు. తమ కుటుంబానికి కృష్ణ కుటుంబంతో నాన్న వైఎస్ రాజశేఖర రెడ్డి కాలం నుంచే ఉన్న ఆత్మీయ బంధాన్ని జగన్ గుర్తు చేసుకున్నారు. సన్నిహిత సంబంధాలు, మధ్య ఉన్న గౌరవం ఈ రోజు కూడా కొనసాగుతూనే ఉందని తెలిపారు. కృష్ణ గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు తన హృదయపూర్వక నివాళులు అర్పించినట్టు జగన్ చెప్పారు. ఆయన చేసిన సేవలు, సినీ పరిశ్రమ అభివృద్ధిలో అందించిన విశిష్ట కృషి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





మనగళం, కర్నూలు సిటీ : ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ పంచాయతీలో "వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీ లో కలెక్టర్ పాల్గొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3 వ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈరోజు వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే థీమ్ తో కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ సహాయంతో టాయిలెట్స్ నిర్మిస్తున్నామని, అయితే వాటిని కట్టెలు, కోళ్లు ఉంచడానికి ఉపయోగిస్తున్నారన్నారు. ఈ పద్ధతి స్వస్తి చెప్పాలని, టాయిలెట్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్రాంతంలో కొంచెం నీరు ఉన్నా కూడా వరి పండిస్తున్నారని, వరి పంట ఎక్కువ నీటిని వినియోగించుకుంటుంది కాబట్టి ఉన్న నీటిని మనం జాగ్రత్తగా వాడుకోవాలంటే వరి పంట కాకుండా, కందులు, శనగలు, ఆముదం లాంటి పంటలను పండించినట్లయితే తక్కువ నీటిని వాడడంతో పాటు మంచి పంటను పండించుకోగలుగుతామని, మంచి ధర కూడా ఆ పంటలకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

కర్నూలు జిల్లాలో అక్షరాస్యత 56 శాతం మాత్రమే ఉందన్నారు. ఇక్కడ కొంతమంది వలసలు వెళ్ళిపోతున్నారని, వలసలు వెళ్ళే సమయంలో పిల్లల్ని కూడా వారితో తీసుకొని వెళ్ళిపోతున్నారని, ఆ విధంగా చేయడం ద్వారా పిల్లలు కూడా భవిష్యత్తులో కూలి పనులకు వెళ్ళే పరిస్థితి చేసే వారవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు చదువుకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సీజనల్ హాస్టల్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వలసలకు వెళ్ళే సమయంలో పిల్లలను మీతో పాటు తీసుకొని వెళ్లకుండా వారిని సీజనల్ హాస్టల్ లో చేర్పించి వారి విద్యకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందచేయాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, ఎంపిడిఓ నాగ అనసూయ , తహసిల్దార్ విద్యా సాగర్, డీ ఎల్ డి ఓ రమణ రెడ్డి, సర్పంచ్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

# సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయ్, హమాలి ఫెడరేషన్ కన్వీనర్ నాగస్వాములు డిమాండ్ చేశారు. సీఐటీయూ హమాలి ఫెడరేషన్ ఓల్డ్ సిటీ కమిటీ సమావేశం నగర నాయకుడు రాంబాబు అధ్యక్షతన సుర్జిత్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనందున కుటుంబ పోషణ కోసం లోడింగ్ అన్లోడింగ్ బరువైన మూటలను ఎత్తి దించుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. లోడింగ్ అన్లోడింగ్ సమయాల్లో చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారని, కాలు, చేతులు ఇరగడం,వెన్నెముక సమస్యలు రావడం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితనా గత్యంతరంలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, అయితే ప్రభుత్వం ఈ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారానికివచ్చిన కూటమిప్రభుత్వం వాగ్దానాలన్నీ తుంగలో తొక్కి కార్పొరేట్ల సేవలో ఉందన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాకపోగ కార్మికచట్టాలను రద్దుచేస్తూ కోడ్లను అమలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పుడైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికచట్టాలు అమలుచేసి అసంఘటిత కార్మికలకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు సోలామన్ రాజు, షేక్ష, బజారి,మాసూం,మద్దిలేటి,విశ్వనాధం,వెంకటేశ్వర్లు, మద్దిలేటి, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాహూజీ సాల్వే జయంతి



మనగళం, కర్నూలు సిటీ : స్వాతంత్ర్య సమరయోధుడు వస్తాద్ క్రాంతి వీర్ లాహూజీ సాల్వే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రం కోడమూరులోని బాలజీనగర్ లో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్, కోడుమూరు రూరల్ మండల అధ్యక్షుడు బెస్త ఈరన్నవస్తాద్ క్రాంతి వీర్ లాహూజీ సాల్వే త్యాగాలను గుర్తు చేశారు. త్రివిధ దళములతో తిరుగుబాటు చేసిన యోధుడు అని కొనియాడారు. జ్యోతిరావు పూలే, బాలగంగాధర తిలక్, వాసుదేవ్ బలవంత్ పాడకే, సదాశివరావు పరాంజపే, మోరో విఠల్ వాల్వేకర్ తదితరులును ఉద్యమకారులుగా తీర్చిదిద్దిన వస్తాద్ అని తెలిపారు. ఆయన శక్తి సామర్థ్యాలను గ్రహించిన నాటి బ్రిటిష్ ప్రభుత్వం క్రాంతివీర్ అనే బిరుదుతో సత్కరించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు సూర్యకుమార్, వెంకటేష్, పరశురామ్, వెంకట్, అంపయ్య, అనిల్, అరుణ్, కుమార్, ధనుష్, గాబ్రిల్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని పూర్తి చేయాలి

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతంలో ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. జమ్మిచెట్టు వద్దనున్న 10 ఎంఎల్‌డీ ఎస్టీపీ పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. పనుల పురోగతి, హంద్రీ నది నీటి ప్రవాహం పెరిగే సందర్భాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలు వంటి అంశాలపై ఆయన విచారణ జరిపారు. కొత్తగా అడ్మినిస్ట్రేషన్ భవనం నిర్మాణాన్ని చేపట్టాలని, జూన్‌లోగా అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సమయానికి పనులు పూర్తిచేయడం అత్యవసరమని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండకూడదని సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రాంమోహన్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, డిఈఈ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వడిపూజ





మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు సూర్యనారాయణ స్వామివారి దేవాలయ దత్త కళాక్షేత్రంలో శనివారం అయ్యప్ప స్వామికి అభిషేకం, పడిపూజ భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. నిజామాబాద్ నుండి కాలినడకన శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎం శ్రీనివాస రావు, ఎస్వీ రమణారెడ్డి కుటుంబ సభ్యులు, సూర్య దేవాలయ ట్రస్టీ సభ్యులు శివ రామకృష్ణ, మాతృమండలి సభ్యుల సహకారముతో అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





మనగళం, కర్నూలు కలెక్టరేట్ : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆశయాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా, ఆలూరి సీతారామరాజు, గామ్ గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గాం మల్లు దొర తదితర గిరిజన నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక మాట్లాడుతూ...1875 నవంబర్ 15న రాంచీ సమీపంలోని ఉలిహట్ గ్రామంలో జన్మించిన భగవాన్ బిర్సా ముండా బ్రిటిషర్లు అన్యాయంగా విధించినపన్నుల రద్దు కోసం గిరిజనులను ఏకం చేసి అపూర్వమైన విప్లవ పోరాటం నడిపారని పేర్కొన్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే ఆయన చేసిన పోరాటం నేటికీ కోటానుకోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. స్వార్థం లేకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను మనం అనుసరించాలన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ నిస్వార్థ సేవ చేయాలి. చిన్న సహాయం చేసినా ప్రజలు ఎంతో పెద్దగా భావించే గుణం ఈ ప్రాంతపు ప్రజల్లో ఉందని అన్నారు. వివాదాలు, కక్షలు, సామాజిక విభేదాలు నుండి బయటపడాలంటే విద్యే మార్గం. చదువుతోనే ప్రాంతం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. యువత చదువుతో ఎదగాలని, సమాజానికి ఉపయోగకరంగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు కైలాష్ నాయక్, యోగేష్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు చంద్రప్ప, ఎరుకల పోరాట సమితి సభ్యులు ఎరుకల రాజు, ఎస్టిఎఫ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ రాము నాయక్, మద్దిలేటి, అడ్వకేట్ బాలస్వామి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కుషాల్ అన్న , సిబ్బంది మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాల్య వివాహాల నిర్మూలన,వరకట్న నిషేధం అంశంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు,పోలీస్ అధికారులు, ఎన్జీవో లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలపైన విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎడ్యుకేషన్, పోలీస్,స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు ఎన్జీవో లు ఈ అంశంలో కీలకంగా పని చేయాలన్నారు. 8 వ తరగతి నుండి 10 వ తరగతి లో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను గురించి పూర్తిగా వివరించాలన్నారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా పిల్లలకు చెప్పాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు కూడా వివరించాలని కలెక్టర్ సూచించారు. సచివాలయంలో మహిళా పోలీస్ ద్వారా బాల్యవివాహాలు జరుగుతున్న అంశంపై వివరాలు సేకరించి, గ్రామ స్థాయి కమిటీలు ఫాలో అప్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం -1961 అమలు పై చర్చిస్తూ, ఎక్కడెక్కడ కేసులు ఎక్కువగా రికార్డు అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ లో ఎక్కువగా కేసు లు రికార్డు అయ్యాయని ఐసీడీఎస్ పీడీ తెలిపారు. వరకట్నం చట్టవిరుద్ధం అయినప్పటికీ, ప్రస్తుత కాలంలోనూ కొనసాగడంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల్లో మార్పు రావాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు, ఆదోని ఆర్డీఓలు అజయ్ కుమార్, సందీప్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఐసీడీఎస్ పీడీ విజయ, ఎన్జీఓలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు సిటీ : వ్యక్తిగతంతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచితే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, టౌన్ మోడల్ పాఠశాల విద్యార్థులతో కలిసి కొండారెడ్డి బురుజు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా కళాశాల మైదానంలో విద్యార్థులతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, అనంతరం ర్యాలీ ముగింపులో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనర్ శుభ్రత అలవాట్లు చిన్నప్పటి నుంచే పెంచుకోవాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి మంచి చర్యలతో నగరం మరింత పరిశుభ్రంగా మారుతుందన్నారు. ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన ఆలోచన ఉండాలి, అప్పుడు మాత్రమే నగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నవంబర్ 17 వ తేదీ న సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కార సమాచారం, దరఖాస్తు ఏ దశలో ఉంది తెలుసుకునేందుకు 1100 కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

## బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగాలి

– ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న




మనగళం, కర్నూలు సిటీ : భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలోనే జరగాలని, ఈవీఎంల ద్వారా అవకతవకలు జరుగుతున్నాయని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్నఆరోపించారు. బీహార్ ఎన్నికల ఫలితాలు బీజేపీ బలం కాదని, కేవలం వాపు మాత్రమేనన్నారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీహార్లో మొత్తం ఏడు కోట్ల 42 లక్షల ఓటర్లు అయితే ఏడు కోట్ల 45 లక్షల ఓట్లు పోలైనాయని, అంటే 100 శాతానికి ఎక్కువ పోలయ్యాయన్నారు. ఎన్నికల కమిషన్ మాత్రం 66.91% అయితే మిగతా ఓటర్లు ఎవరని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, నరేంద్ర మోడీ, అమిత్ షా కుట్రల వల్లనే కాంగ్రెస్ పార్టీ వెనుకపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ జరుగుతుందని, బీహార్ ఎన్నికలు ప్రజాతీర్పు కాదని అడ్డదారిలో గెలిచారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు అభిమానం ఉందని, దొంగ ఓట్లతో గెలిచి గద్దెనెక్కి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు బీహార్ ఫలితాలను చూసి సంబరపడుతున్నారని, కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రతో ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ సెక్రెటరీ బి సుబ్రహ్మణ్యం, సిటీ అధ్యక్షుడు డబ్ల్యూ సత్యరాజు, కాంగ్రెస్ నాయకులు జాన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ల డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం





మనగళం, కర్నూలు క్రైం : మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్ట ప్రకారం నేరమని, పిల్లలను ఏ మాత్రం ప్రోత్సహించొద్దని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని, ట్రాఫిక్ నిబంధనలు , రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు, వాహనాల యజమానులకు సూచించారు. ఈ మేరకు పోలీసులు మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో పలు ప్రదేశాలు, పాఠశాలు, కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని , ప్రజలందరూ జిల్లా పోలీసులకు సహకరించాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. రెండవ సారి నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లైతే ఆ వాహన యజమానులు, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు , వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హెచ్చరించారు. 2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా పసుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మన గళం కర్నూలు : స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కోడుమూరు నియోజక వర్గం కర్నూలు మండలం పసుపుల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన శుభ్రత పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాల్లో కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారులు, ప్రజలు కలసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులతో పాటు స్థానిక ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు స్వచ్ఛత విషయంలో ముందుండి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలని కోరారు.మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. అదేవిధంగా, భవిష్యత్తులో కోడుమూరు నియోజకవర్గాన్ని పూర్తిగా పరిశుభ్ర నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే గారు తెలిపారు.



## బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు న్యాయం చేయండి



మనగళం, కర్నూలు సిటీ : బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన నెట్వర్క్ వ్యవస్థను ప్రతిష్టపరిచి సేవలను అందించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. శనివారం ఆయన కేంద్ర సమాచార, టెలికమ్యూనికేషన్ మంత్రికి లేఖ పంపించారు. చాలా సంవత్సరాలుగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఎదుర్కొంటున్న నెట్వర్క్ సమస్యలను పరిష్కరించాలని లేఖలో పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. ఫోన్ చేసే సమయంలో ఎదుటి వ్యక్తికి స్పష్టంగా వినిపించడం లేదని, కొన్ని సందర్భాలలో కాల్ డ్రాప్స్ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సమస్యలను వినియోగదారులకు పెద్ద అసౌకర్యంగా ఉందన్నారు. ప్రైవేట్ నెట్వర్క్ లు సరైన సేవలను అందిస్తున్నప్పటికీ బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఇంకా సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఈ సమస్యలను ప్రెస్ క్లబ్ దృష్టి తీసుకొచ్చారని, ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించాలని కోరారు. చాలామంది సమస్యలు ఎదుర్కొంటున్న వేరే నెట్వర్క్ వెళ్లేందుకు ఇష్టపడటం లేదని ప్రశ్నిస్తే.... ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడం తమ బాధ్యత అని వినియోగదారులకు చెప్పడం చాలా సంతోషాన్ని కలిగిస్తున్నదని ఆయన తెలిపారు.

## భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు లో పాల్గొన్న శ్రీశైల ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు





మనగలం :శ్రీశైలం : శ్రీశైలంలోని మేకల బండ ప్రాంతంలో గిరిజన చెంచు కాలనీలో నేడు భగవాన్ బిర్సా ముండా 150 జయంతి వేడుకలను స్థానిక చెంచు మహిళలు స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి వారి చిత్రపటానికి పుష్పాంజలి కట్టించి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆదివాసీ సమాజ గర్వం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉల్గులాన్ తిరుగుబాటును నడిపిన మహానీయుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళులు. భూమి హక్కుల కోసం, అటవీ సంపద రక్షణ కోసం, స్వాతంత్ర్యం కోసం బాల్యం నుంచే పోరాడి, 25 ఏళ్ల వయసులోనే అమరుడైన బిర్సా ముండా ఆదర్శాలు నేటికి మనల్ని స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాయి. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ఆదివాసీ హక్కులను కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండల సభ్యురాలు రంగమ్మ బిజెపి మండల అధ్యక్షులు చదువుల శ్రీను జిల్లా సీనియర్ నాయకులు సాయిరాజు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి బిజెపి నాయకులు గణేష్ సాయి ఆనంద్ చిత్రాల సాయి మంజుల చంద్రకళ బోయ మల్లికార్జున స్థానిక చెంచు మహిళలు గిరిజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయ నృత్యం ప్రదర్శించడం జరిగింది ఈ సందర్భంగా స్థానికే సమస్యలను వారు ప్రస్తావించడం జరిగింది

# సంపాదకీయం

## అంతర్జాతీయ సహన దినం - భిన్నత్వాన్ని అంగీకరించే సామర్థ్యం కోల్పోతే నాగరికతే ప్రమాదంలో పడుతుంది

- సహనం ఎందుకు సంఘటిత సమాజానికి పునాది?
- అసహనం ప్రపంచవ్యాప్తంగా ఎలా పెరుగుతోంది. లోతైన విశ్లేషణ
- సహనాన్ని వ్యక్తిగతం నుంచి వ్యవస్థ స్థాయికి ఎలా తీసుకెళ్లాలి?

ప్రపంచం ఎన్నడూ చూడని వేగంతో మారిపోతున్న ఈ కాలంలో, మనిషి ఆలోచన, భావోద్వేగాలు, సంబంధాలు ఈ ఒత్తిడిలో మనుషుల మనసులో మొట్టమొదట క్షీణించేది సహనం. వాదించగలిగే శక్తిని కోల్పోయి, వినలేని స్థితికి చేరి, భిన్నాభిప్రాయాన్ని అంగీకరించలేకపోయే స్థాయికి వస్తే నాగరికతే ప్రమాదంలో పడుతుంది. అందుకే నవంబర్ 16న ప్రపంచ దేశాలు పాటించే అంతర్జాతీయ సహన దినం కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదుబీ ఇది మన అనేక శతాబ్దాల మానవ చరిత్రను నిలబెట్టిన మూల సిద్ధాంతాన్ని గుర్తుచేసే సార్వత్రిక హెచ్చరిక.

మనిషి సహనాన్ని మొదటగా కోల్పోయే ప్రదేశం కుటుంబమే. తల్లిదండ్రులు పిల్లలపై తమ అభిప్రాయాలను బలవంతంగా రుద్దడం, పిల్లల అభిరుచులను ఖండించడం ఇవి వ్యక్తిగత స్వేచ్ఛను అణచివేసే మొదటి చోటు. ఈ అణచివేత పెద్దయ్యాక సమాజంపై ప్రతిబింబిస్తుంది. ఉద్యోగాల్లో భిన్న అభిప్రాయాలను అంగీకరించని అలవాటు, రాజకీయాల్లో ప్రతిపక్షాన్ని శత్రువుగా చూడటం, మతపరమైన భేదాలను పొలిటికల్ అస్త్రాలుగా మార్చటం

సహనం అనేది పుట్టుకతో వచ్చే గుణం కాదుబీ అది సంస్కారం. దానిని నేర్పించాలి, ఆచరించాలి, నిలబెట్టాలి.

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అసహనం కారణాలను పరిశీలిస్తే, తప్పుడు సమాచార ప్రభావం అత్యంత ప్రమాదకరంగా కనిపిస్తుంది. సోషల్ మీడియా వేదికలు %శీఝుఎ% సమాచార పిచ్చికార్మికాల్లా పనిచేస్తున్నాయి. ఒక్క క్షణంలో వందల కోట్ల మందికి చేరే తప్పు వార్త ఒక సమాజాన్ని మైనారిటీ మేజారిటీ కోణంలో విభజించగలదు. కేవలం ఒక వీడియో, ఒక అభిప్రాయం, ఒక స్టేటస్%ొ% క్షణాల్లో దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. ఇది కేవలం భారతదేశానికి కాదు అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆఫ్రికా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. గ్లోబల్ అసహనం ఒక సామాజిక రోగంగా మారింది.

అసహనానికి రెండో పెద్ద ఆధారం ఆర్థిక అసమానతలు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలలో నిరాశ, కోపం, అన్యాయం భావన పెరుగుతుంది. ఈ కోపాన్ని రాజకీయ గుంపులు వారి ప్రయోజనాల కోసం మలుస్తాయి. భిన్న జాతులు, మతాలు, భాషలను ఒకరికొకరు ఎదురుగా నిలబెడతాయి. అలా నిర్మాణాత్మక సమస్యలపై చర్చ జరగాల్సిన స్థానంలో, భావోద్వేగాలపై ఆధారపడిన ద్వేషం ద్నుమారం లేపుతుంది. సమాజం చీలిపోవడానికి ఇది అత్యంత ప్రమాదకరమైన దశ. ద్వేషానికి బలి అయ్యేది ఒక్క వర్గం కాదు మొత్తం దేశం.

మూడో కారణం వ్యక్తిగత ఆత్మవిశ్వాసం తగ్గటం. మన అభిప్రాయం తప్పదని అనుకోవడం, మనకు భిన్నంగా ఆలోచించే వారికి అర్హత లేదని చూడటం ఇది మానసిక అసహనానికి మొదటి అడుగు. మనపై విమర్శలు వస్తే భయపడటం, వాటిని స్వీకరించకుండా ప్రతిద్వంద్వంగా మారడం ఇతరులను కాదు, తమకే నష్టాన్ని కలిగిస్తుంది.

స్వీయ విశ్వాసం ఉన్నవాడు మాత్రమే సహనంతో ఉండగలడు.

సహనం అనేది "ఇతరులను భరించడం" కాదుబీ

ఇతరుల అభిప్రాయంలోనూ ఒక నిజం ఉండొచ్చనే జ్ఞానపరమైన వినయము.

ఇలాంటి పరిస్థితిలో సహనాన్ని పెంపొందించడం ఎలా?

మొదట వ్యక్తిగత స్థాయిలో మన భావోద్వేగాలపై మనకే నియంత్రణ ఉండాలి. సమాలోచన కలిగి ఉండాలి. మనకంటే భిన్నంగా ఆలోచించే వ్యక్తిని మాట్లాడనివ్వాలి. అతని అనుభవంలో మనకు తెలియని నిజం ఉండొచ్చు.

ఇంటి స్థాయిలో పిల్లలతో మాట్లాడేటప్పుడు వారి ఆలోచనలను నిరాకరించకుండా, ఆలోచించమని ప్రోత్సహించాలి.

సామాజిక స్థాయిలో మీడియా, విద్యా వ్యవస్థలు, ప్రభుత్వాలు ప్రజలను విభజించే కథనాలను కాకుండా, ఏకతను బలోపేతం చేసే విలువలను ప్రోత్సహించాలి.

దేశ స్థాయిలో చట్టం, పాలన, విధానాలు విభజన కాదని, సమగ్రతే శక్తి అని గుర్తుచేసేలా ఉండాలి.

చివరగా, అంతర్జాతీయ సహన దినం మనకు చెప్పే మాట సులువు కానీ ఎంతో శక్తివంతమైనది:


భిన్నత్వం విభజించదు%ొ% అసహనమే విభజిస్తుంది.

మతం, భాష, వర్గం, అభిప్రాయంఇవి భేదాలు కాదుబీ ఇవి మనిషి అనుభవాలకు రంగులు.

అవి లేకపోతే ప్రపంచం గోధుమ రంగులోనే ఉండిపోయేది.

అందుకే, ఒక్కరోజు సహనాన్ని గుర్తుచేసుకోవడం సరిపోదు ప్రతి రోజు, ప్రతి సందర్భం, ప్రతి నిర్ణయంలో అది జీవించాలి.

# తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం





నందవరం మండలం 15 నవంబర్ మనగలం న్యూస్ : నందవరం మండలం మాచాపూర్ గ్రామం "సాగర్ విజయరాజ్ "రైతు పండిస్తున్న పంటలు తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం 2019లో ప్రభుత్వ ఉద్యోగాన్ని పదవి విరమణ తర్వాత సొంత గ్రామమునందు ఉన్న భూమిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో గ్రామాన్ని సందర్శించి నేల స్వభావం నీటి కొరత దృష్టిలో ఉంచుకొని 11 బోర్లు వేయించడం అందులో మూడు బోర్లు మాత్రమే సక్సెస్ కావడం జరిగింది గ్రామంలో సుమారు 45 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు ఉండడం గమనించి తక్కువ నీటితో ఎక్కువ వేడిని తట్టుకోగలిగిన ఉండేనా పంటలను గురించి తెలుసుకొని ఖర్జూర మొక్కలు నాటుకోవాలని నిర్ణయం చేసుకోవడం సహదేవు నర్సరీ వారి ఆధ్వర్యంలో మొక్కలు తెప్పించి ఏప్రిల్ 2021 4 ఎకరాలలో నాటించడం జరిగింది మొక్కలు నాటు సమయములో గ్రామ రైతులు ఈ భూమి వాతావరణంలో ఖర్జూర ఎలా పండుతుంది అని అవహేళన చేసినప్పటికీ మరి కూడా ఉద్యాన శాఖ కూడా మీ ధైర్యంతో ప్రయత్నం చేయండి అని ఈ ప్రాంతంలో ఇంతవరకు ఇలాంటి మొక్కలు నాటింది లేదని చెప్పి నప్పుడు ముందు అడుగు వేసి మొక్కలు నాటడం జరిగింది 20 24 సంవత్సరంలో అక్కడ అక్కడ గలలు వేయడం ఈ నెలలో కూడా ఖర్జూర పండించొచ్చు అని ధైర్యం రావడం జరిగింది నాటిన మొక్కల కాయుటకు 5–8 సంవత్సరములు పట్టును నాటిన మొక్కలు సుమారు 50 సంవత్సరములు కాపు కాయును ఒక్కొక్క చెట్టు 10–15 గెలలు రావడం ఒకే గల 20–60 కిలోలో బరువు వరకు రావడం జరుగును ఎకరం లో సుమారు 55 నుండి 60 మొక్కలు నాటడం జరిగింది

అంతర పంట డ్రాగన్ ఫ్రూట్ 2 ఎకరాలు నందు వియత్నాం రెడ్ అను రకమును నాటించడం జరిగింది. దీన్ని ద్వారా ఇప్పటివరకు రెండు పంటలు ద్వారా రెండు లక్షలు ఆదాయము రావడం జరిగింది అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం తీసుకోవడం జరుగుతుంది అని హర్షం వ్యక్తం చేస్తున్న రైతు.

# ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని అంగనవాడి రెండవ సెంటర్ నందు టీచర్ నియామకంలో అవకతవకలు

మన గళం బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో అంగన్వాడీ రెండవ సెంటర్ నందు టీచర్ గాఉన్నటువంటి బి లక్ష్మీదేవి అనారోగ్య కారణాల వలన ఉద్యోగానికి రాజీనామా చేయడం జరిగింది. అదే సెంటర్ నందు ఆయా గా గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి రామేశ్వరికి టీచరుగా బాధ్యతలు ఇవ్వాల్సిన ఐసిడిఎస్ అధికారులు ఒకటవ సెంటర్లో పనిచేస్తున్నటువంటి ఆయాకు పద్మావతి కి నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు వారు మీడియా కు తెలిపారు. ఈరోజు డోన్ ఐసిడిఎస్ ఆఫీస్ నందు సిడి పి ఓ ను కలవడంతో కొంత గందరగోళం జరిగింది ఆ నియామక ఉత్తర్వులు నిలిపివేసినట్లు తెలిపారు.



# గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు




మనగళం, పగిడ్యాల : నిజమైన శ్రేయస్సు అంటే మోక్షమేనని, మోహాన్ని నశింపచేసుకోవడమే మోక్షమని, వస్తుప్రీతి సుఖాన్ని అందించకపోగా దుఃఖ కారకమవుతుందని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, ప్రాతకోటలో వెలసిన శ్రీ మోక్షేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ మేరకు శనివారం శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీత, శ్రీ వేంకటేశ్వర స్వామి అవతార విశేషాల గురించి భక్తులకు ఆయన వివరించారు. ముగింపు సందర్భంగా భక్తులందరితో సామూహిక కుంకుమార్చన, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పి. శేషమ్మ, విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, నందికొట్కూరు స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మీ, ఆలయకమిటీ సభ్యులు, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ఎమ్మెల్యేగా...నవనీత్ కుమార్

**- 26న బాలల శాసనసభ కు హాజరుకానున్న పేదవిద్యార్థి - దైవం దీన్నె జడ్పీహెచ్ స్కూల్ స్టూడెంట్ ఎంపిక - వెల్లువెత్తుతున్న అభినందనలు**

మనగళం, ఎమ్మిగనూరు : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బాలల శాసనసభ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దైవందిన్నె విద్యార్థి నవనీత్ కుమార్ ఎంపిక అయ్యాడు. బాలల శాసనసభ కు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థి ఎమ్మెల్యేలు (స్టూడెంట్ ఎమ్మెల్యేలు ) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నవంబర్ 24వ తేదీ నుండి 26 వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని అమరావతి లో జరిగే బాలల శాసనసభ కు స్టూడెంట్ ఎమ్మెల్యేలు హాజరై ప్రసంగిస్తారు. ఈ నేపథ్యంలో దైవందిన్నె తొమ్మిదవ తరగతి విద్యార్థి నవనీత్ కుమార్ ఎంపిక అయ్యాడు. పేద విద్యార్థి నవనీత్ కుమార్ ఒక్కరోజు ఎమ్మెల్యేగా ఎంపిక కావడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు పోటీ నిర్వహించగా నిరుపేద కుటుంబానికి చెందిన నవనీత్ కుమార్ ప్రతిభ చాటాడు. తల్లి కుట్టు మిషను కుడుతూ కుమారుడిని చదివస్తున్న నేపథ్యంలో చదువులోనూ చురుకుగా ఉన్న నవనీత్ కుమార్ ను ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. ప్రతిభ చాటిన నవనీత్ కుమార్ ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి ఒక్కరోజు ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థి నవనీత్ కుమార్ ఎంపిక



గర్వకారణం అని ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థి నవనీత్ కుమార్, అతని తల్లి కి అభినందనలు తెలియజేశారు. విద్యార్థి నవనీత్ కుమార్ కు తర్ఫీదు ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అబ్దుల్ రహీం, చిట్టి , మైబూన్ , మాదన్న ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ అభినందించారు. ఉపాధ్యాయులు దాదాబాషా, సంపత్ కుమార్, అల్లయ్య గౌడ్ , సుంకన్న , యోగలింగమూర్తి , వీరేష్, హేమంత్ కుమార్, విజయకుమార్, జఫరున్నీసా, పద్మ, నాగవేణమ్మ, ఇందిర, సుధా మాధవితోపాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి.మాదన్న విద్యార్థులను అభినందిస్తూ భారత రాజ్యాంగం సంక్షిప్త పుస్తకం బహూకరించారు.

## పరిసరాల శుభ్రత సామాజిక బాధ్యత





మనగళం, నంద్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పారిశుద్ధ్య చర్యలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొన్నారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభ్యున్నతికి, అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆమె గుర్తుచేశారు. డీఆర్ఓ రాము నాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి శుభ్రత చేశారు. అనంతరం కలెక్టర్ తో పాటు జెసి, అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## విజయ్ మృతి తీరనిలోటు.. ముచ్చలపురి శ్రీనివాసులు .



మన గళం అవుకు : ఉపాధ్యాయుడు విజయ్ మృతి తీరని లోటు అని అవుకు పట్టణంలోని మదర్ మోడల్ పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపూరీ శ్రీనివాసులు అన్నారు. విజయ్ గత 15 సంవత్సరాలుగా తమ పాఠశాలలో సాంఘిక శాస్త్రం అభ్యసిస్తూ ఇటు ఉపాధ్యాయులతో, అటు విద్యార్థులతో మంచి సత్సంబంధాలు కలిగిన ఉపాధ్యాయుడిగా ఉండేవాడు. గత డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి పాణ్యం గురుకుల పాఠశాలలో నెల క్రితం ఉద్యోగం చేరడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆనందం పొందేలోపు ఆ ఆనందమంత అడవి కాసిన వెన్నెలలాగా మృత్యువు రూపంలో తుడిచివేసింది అని విచారణ వ్యక్తం చేశారు . గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయుడు విజయ్ మృతదేహాన్ని చూసేందుకు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భౌతిక దేహాన్ని చూసి కన్నీటి పర్యంతరం అయ్యారు.

## శివ పంచాక్షరి మంత్రంతో మారుమోగిన సాయి మందిరం.



( ఆలూరు మనగళం ): ఆలూరు పట్టణంలో స్థానికంగా వెలసిన శ్రీ సద్గురు సాయినాథ మందిరంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు శివ పంచాక్షరి మంత్రం జపిస్తూ, పూలతో శివలింగం అలంకరణతో పాటు దీపోత్సవ కార్యక్రమం నిరహించారు. అనంతరం సాయిరాం ఆలయ ఆవరణంలో ఉన్న ఉసిరి చెట్టుకు పూజలు చేసి, మొక్కులు తీర్చుకొన్నారు. అనంతరం కార్తీక వనబోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం ఆలయ కమిటీ, శ్రీ బెల్లగుండు ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## సి.బెళగల్ మండల కేంద్రంలోని సీసీ రోడ్డు నిర్మాణం వెడల్పు 40 అడుగులకు పెంచాలి సిపిఐ డిమాండ్

మన గళం సి.బెళగల్: సి.బెళగల్ మండల కేంద్రంలోని రోడ్డు నిర్మాణం వెడల్పు 40 అడుగులకు పెంచాలని కోరుతూ సీపీఐ బెళగల్ మండల సమితి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనుల దగ్గర ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమానుద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. రాజు, జిల్లా సమితి సభ్యుడు శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ ప్రధాన రహదారి లేక మండల ప్రజలు గత అనేక సంవత్సరాలనుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో అనేకసార్లు ఆందోళన నిర్వహించిన ఫలితంగా రోడ్డు నిర్మానానిక ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, అందులో భాగంగానే రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని అయితే చేపడుతున్న రోడ్డు నిర్మాణం కేవలం 20 అడుగులు వెడల్పు మాత్రమే నిర్మాణం చేపడుతున్నారని దీనివలన సమస్య పరిష్కారం కాకపోగా ఇంకా సమస్య పెరిగే అవకాశం ఉందని సీపీఐ నాయకులు ఆర్ అండ్ బి అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు 20అడుగుల రోడ్డు నిర్మాణంతో చాలా చిన్నదిగా రోడ్డు తయారవుతుందని, అప్పుడు వ్యాపార వర్గాలు, ప్రజలు అనేక ప్రమాదాలకు ఆర్ అండ్ బి అధికారులు కారణమావుతారని ప్రశ్నించడంతో అధికారులు చేసేది ఏమిలేక వినతిపత్రం తీసుకోని అక్కడినుండి వెళ్లిపోయారు. అక్కడినుండి సీపీఐ నేతలు, గ్రామ ప్రజలు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకొని సమస్యను వివరించి వినతిపత్రం అందచేశారు. పదిరోజులలోపు సమస్యను పరిష్కరించకపోతే మండల ప్రజలను కలుపుకొని పెద్దఎత్తున వరుస ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం అవుతామని హెచ్చరిస్తున్నాము. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి






మల్లిఖార్జున, నాయకులు నల్లన్న, పక్కిరన్న, చిన్న నాగన్న, రాముడు, పెద్ద నాగన్న, గోవిందు, స్థానిక మండల ప్రజలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌలిక వసతుల పెంపుపై దృష్టి పెట్టాలి

- తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార నాణ్యతపై నిరంతర శ్రద్ధ అవసరం
- పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




మనగళం, నంద్యాల : జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల వసతి గృహాల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బిసి సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమనాథ్ కుమార్, గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి, 38 వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలి వెళ్తారని, అలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన 25 వేల మంది విద్యార్థుల్లో 82 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మిగతా 18 శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డిసెంబర్ 5 నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తవుతుందని, 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం, అపరిశుభ్ర పరిస్థితులు, మౌలిక సదుపాయాల లోపాలను తీవ్రంగా పరిగణిస్తామని, కండక్ట్ రూల్స్ ప్రకారం సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన, ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆమె స్పష్టం చేశారు. స్పెషల్ అధికారుల నివేదికలను పరిశీలిస్తూ, ప్రతి హాస్టల్ సామర్థ్యం, గదుల లభ్యత, భవనం స్థితి, ఆర్ఓ ప్లాంటు, దోమతెరలు, మంచాలు, సిక్ రూమ్, ఆడుకునే స్థలం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల పరిస్థితి, సిబ్బంది లభ్యత వంటి అంశాలపై వివరాలు సేకరించారు. అన్ని హాస్టల్లో తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకు స్వయంగా పర్యవేక్షిస్తానని తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, నాణ్యమైన ఆహారం, విద్యుత్ సదుపాయం, భద్రతా చర్యలు... వీటన్నింటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అన్ని వసతి గృహాల్లో ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఈ సమయంలో స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు జరపాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అవసరమైనన్ని డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణ మెరుగైతే అక్కడి సామర్థ్యం పెరిగి మరింత మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. సమావేశంలో మండలాల వారీగా స్పెషల్ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి ఎమ్మెల్యే కోట్ల





మన గళం బేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఈ రోజు శనివారం బేతంచర్ల మండల గ్రామ మరియు వార్డ్ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సేవల పంపిణీపై విస్తృతంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రధాన ద్వారం అని, ప్రతి సిబ్బంది తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు తీసుకువస్తే వాటిని తక్షణమే పరిష్కరించాలి, నిర్లక్ష్యం లేదా ఆలస్యం అసహ్యకరమని స్పష్టం చేశారు. అలాగే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలపై సత్వర చర్య తీసుకుంటేనే ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుతారు.

- ఆలూరు గ్రంధాలయ శాఖా అధికారి కె.విజయభాస్కర్.

(ఆలూరు మనగళం): ఆలూరు శాఖా గ్రంధాలయం నందు రిటైర్డ్ హెడ్ మాస్టర్ వీరస్వామి, రిటైర్డ్ ఆర్మీ నర్సి రెడ్డి మరియు రామూర్తి నాయుడు చేతుల మీదుగా మరియు మొలగవల్లి శాఖా గ్రంధాలయం నందు బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర, టీచర్ సామన్న, క్యాషియర్ సంతోష్, మరియు పంచాయితీ సూపర్వైజర్ రామాంజనేయులు చేతులమీదుగా 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించడం జరిగింది. వారోత్సవాలలో భాగంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగినది. తదుపరి ఆతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి చదువుకోవాలని తెలిపారు. తదుపరి గ్రంధాలయ అధికారి మాట్లాడుతూ వారికి కృజ్ఞతలు తెలుపుతూ పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది అలాగే రేపు అనగా 15/11/2025న పుస్తక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అలాగే 20/11/2025 వరకు ఆలూరు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వారోత్సవాల నందు పాఠకులు మరియు పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి కె విజయభాస్కర్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ వీరస్వామి, రిటైర్డ్ ఆర్మీ నర్సి రెడ్డి, రామూర్తి నాయుడు మరియు బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర, టీచర్ సామన్న, విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.





## ఆలూరు పట్టణ అధ్యక్షులుగా బోయ కిట్టు.

**- టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆమోదం.**






(ఆలూరు మనగళం): ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆలూరు టౌన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆలూరు పట్టణ టౌన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం మరియు ఆమోదం మేరకు ఆలూరు పట్టణ అధ్యక్షులుగా బోయ సామాజిక వర్గము నుంచి టీడీపీ యువ నాయకుడు బోయ కృష్ణనంద అలియాస్ కిట్టు నియమితులు అయ్యారు. ఆలూరు పట్టణ అధ్యక్షులుతో పాటు తొమ్మిది మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి జ్యోతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు టీఎన్ఎఫ్ యూత్ కన్వీనర్లు, యూనిట్ నంబర్లు మరియు వైకుంఠం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న వైకుంఠం జ్యోతి.







( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఆలూరు మండలం కేంద్రంలో ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంచేందుకు ఆలూరులో స్వర్ణాంధ్ర%-% స్వచ్ ఆంధ్రా ర్యాలీలో ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి మరియు పంచాయతీ అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. సందర్బంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శుభ్రతతో ఉండాలని, ప్రతి వీధి శుభ్రంగా ఉంచుకోవాలని, సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని తెలిపారు. శుభ్రమైన ఆలూరుతో పాటు శక్తివంతమైన ఆంధ్రప్రదేశ్ కోసం కలిసి ముందుకు సాగుదాం అని పిలుపునిస్తూ, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి ముఖ్య అధితులుగా హాజరైన.

**- ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ.**





(ఆలూరు మనగళం): గుంతకల్ పట్టణంలో వాల్మీకి రమణ ప్రత్యేక ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, కుటుంబ సమేతంగా గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





మన గళం కోడుమూరు: కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రజలను ఉద్దేశించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజల్ని వారు కోరారు ఈ వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం కోడుమూరు పట్టణంలో ఉన్న ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రం (%జఎజ%) ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, శుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, అత్యవసర సేవల పరిస్థితులు తదితర అంశాలు పరిశీలించారు.హాస్పిటల్ లో ట్రీట్మెంట్ ఎలా సాగుతుంది సదుపాయాలు ఎలా ఉన్నాయని చికిత్స తీసుకుంటున్న వారితో ప్రత్యక్షంగా మాట్లాడి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రజలు సీజనల్ వ్యాధులు టైఫాయిడ్ , మలేరియా వంటి వ్యాధుల భారిన పడటం జరుగుతుంది కావున వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, సాధికార వైద్య సేవలు ప్రజలకు అందేలా తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యంగా ఈ ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలు గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం ఎక్కువగా రావడం జరుగుతుంది కూటమి ప్రభుత్వం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో వెళ్తోంది కావున హాస్పిటల్ యాజమాన్యం వైద్యులు తగిన వైద్యం అందించి ప్రజలకి సేవ చేయాలని కోరారు .ఎమ్మెల్యే హాస్పిటల్ లో ఉన్న లాబొరేటరీ తనిఖీ చేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ గురించి ఆరా తీశారు. ముఖ్యంగా గుండె జబ్బు వచ్చినప్పుడు ప్రాథమిక చికిత్స లో భాగంగా 45000 రూపాయలు పడే %జశ్రీఖఇఅఎ% ఇంజెక్షన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు.ఈ ఇంజెక్షన్ ఈ హాస్పిటల్ లో అందుబాటులో ఉందా లేదా వైద్య అధికారులను అడిగారు .వైద్యులు ప్రతి ప్రభుత్వ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటుందని చెప్పారు కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ కుక్క కాటుకు టీకాలు కూడా అందుబాటులో ఉన్నాయని కుక్క కాటుకు గురి అయిన వెంటనే ఇక్కడికి వచ్చి టీకాలు వేయించుకోవాలని ప్రజలకి తెలియజేశారు.అలాగే ఫార్మసీ లో తగిన మందులు టీకాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. హాస్పిటల్.కి సంబంధించి ఏదైనా కొరతగా ఉన్న తెలియజేస్తే ప్రభుత్వం తరపున అన్ని సదుపాయాలు కల్పిస్తామని వైద్యులు సకాలంలో తగిన వైద్యం అందించి ప్రజలకి సేవ చేయాలని సూచించారు. అలాగే హాస్పిటల్ ఆవరణలో కంప చెట్లు ఉన్నాయని వాటిని తొలగించాలని, వాటర్ లీకేజీ ఉందని ఎంఎల్ఏ స్వయంగా గమనించి వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. హాస్పిటల్ చుట్టూ బయట లోపల పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు.

## కోడుమూరు నందు జి వి ఆర్ ఉన్నత పాఠశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక జి వి ఆర్ ఉన్నత పాఠశాల లో, 58వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు %జీ%.రామచంద్రుడు, స్థానిక గ్రంథాలయ అధికారి , అశోక్, పాఠశాల నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగినది, మరియు గ్రంథాలయాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించి, పుస్తక పఠనం వలన కలిగే లాభాలు, గత చరిత్ర విషయాలను, తెలుసుకోవడం వలన విజ్ఞానాన్ని పెంపొందిస్తాయ ని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ లు రత్న నాయక్, వీర ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు కిషోర్, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది గాజుల కృష్ణమోహన్, లైబ్రరీ అసిస్టెంట్ దండు కుమార్ నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం బాగుంటుంది ఎంపీడీవో ఏసీ రాముడు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని ఎంపీడీవో ఏసీ రాముడు ఈ సందర్భంగా తెలియజేశారు శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముడుమలగుర్తి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాల పర్యవేక్షణ ప్రజలతో, పాఠశాల పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత అంశాల మీద పిల్లలకి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందు పిల్లలతో చేతులు శుభ్రం చేసుకునే విధానంపై సంబంధిత ఆరోగ్య శాఖ సిబ్బందితో అవగాహన కల్పించారు. అదేవిధంగా వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఒక్క ఇంటిలో వాడేవలెనని బహిరంగ మల, మూత్ర విసర్జన చేయరాదని పిల్లల ద్వారా పెద్దలకు అవగాహన కల్పించే విధంగా పిల్లలకు తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి మూడు అంగన్వాడి సెంటర్స్ ను కూడా సందర్శించి అంగన్వాడి సెంటర్లలో పిల్లల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత మీద పరిసరాల పరిశుభ్రత మీద పర్యవేక్షణ చేసి సూచనలు చేశారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశము ఆవాస్ ప్లస్ సర్వేనందు ఇంజనీరింగ్ అసిస్టెంట్ను పరివేక్షణ చేసి వేగవంతంగా అర్హత ఉన్నటువంటి లబ్ధిదారులందరికి కూడా ఆవాస్ ప్లస్ సర్వేలో నమోదు చేయవలసిందిగా వారు ఆదేశించారు

## కోడుమూరు నుంచి శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప దీక్షాపరులు




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక ధర్మపురి క్షేత్ర శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఇరుముడి మహోత్సవ కార్యక్రమం ఉండడంతో భక్తుల సందడితో కోలాహలంగా మారింది. శనివారం ఆలయంలో మండల దీక్షలు పూర్తి చేసుకున్న 33 మంది అయ్యప్ప దీక్షాపరులు, సుధీర్ శాస్త్రి స్వామి, చిట్టిబాబు గురుస్వామి ఆధ్వర్యంలో టీచర్ రఘు గురుస్వామి, వర్కూరు కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టించుకుని శబరిమలైకి బయలుదేరి వెళ్లారు కోడుమూరు ధర్మపురి క్షేత్ర శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, మంగళహారతి నిర్వహించారు అలాగే ఇరుముడి కట్టిన అయ్యప్పలు శ్రీశ్రీశ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో స్వామివారి దర్శనం చేసుకుని క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని స్వామివారి కృప ఎల్లప్పుడూ వారి కలిగి ఉండాలని ఆలయ కమిటీ వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నలుబోలు విజయభాస్కర్ రెడ్డి, జీతూరి రవికుమార్, మాదుగుండు రాఘవేంద్ర గురుస్వామి, కాటేగారి గోపి, అయ్యప్పస్వాములు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మనూరు నారాయణకు ఘన స్వాగతం పలికిన కోగిలతోట గ్రామస్తులు





(ఆలూరు మనగళం): హొళగుంద మండలం, కోగిలతోట గ్రామం సర్పంచ్ నాగప్ప ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాము సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు మరియు ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ కోగిలతోట గ్రామానికి వెళ్లి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై, నాగప్ప ఆదిత్యన్ని స్వీకరించరు. ఈ కార్యక్రమంలో కోగిలతోట గ్రామస్తులు మరియు గుమ్మనూరు నారాయణ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కోడుమూరు నందు గల ప్రభుత్వ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి.




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి ఆ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పరిశీలించారు .అలాగే స్థానిక హెడ్ మాస్టర్ పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉందని ఎంఎల్ఏ దృష్టి కి తీసుకురావడం జరిగింది. ఎంఎల్ఏ వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే పక్కన ఉన్న %బాజ% హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, నీటి సదుపాయాలు, శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, పాఠశాల హాజరు వంటి అంశాలను ఎమ్మెల్యే గారు సమీక్షించారు. అక్కడున్న సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు హాస్టల్‌లో ఉన్న లోటుపాట్లను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కోడుమూరు ప్రాంతంలోని ప్రభుత్వ హాస్టళ్లలో మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల ఇద్దరు విద్యార్థులపై దాడి జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని అలాంటి ఘటన పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత హాస్టల్ సిబ్బంది చూసుకోవాలని హెచ్చరించారు

# గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి పరిష్కరించిన కోడుమూరు ఎమ్మెల్యే





మన గళం కోడుమూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఈరోజు కోడుమూరు నియోజక వర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే గారు ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310